

నర్సాపూర్: ఎమ్మెల్యే సునీతారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



మెదక్ మున్సిపాలిటీ: బుడగలను వదులుతున్న రోహిత్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్



పాపన్నపేట: అమ్మవారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి



వెల్దుర్తిలో నిర్వహించిన శోభాయాత్రలో దుర్గాదేవిని ఊరేగిస్తున్న దుర్గాస్వాములు

# మిన్నంటిన దసరా సంబురాలు




చేగుంట: రెడ్డిపల్లిలోని పెద్దమ్మ ఆలయంలో జంబి చెట్టుకు పుజలు చేస్తున్న గ్రామస్తులు



చేగుంటలో రావణకాష్టం



నిజాంపేటలో రావణ దహనం



అల్లదుర్గంలో రావణ దిష్టిబొమ్మ



మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రావణ దహనంలో పాల్గొన్న ప్రజలు



మెదక్ రూరల్: మచవరంలో 108 రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం

- **ముగిసిన దేవీ శరన్నవరాత్రులు**
- **శమి వృక్షాల వద్ద ప్రత్యేక పూజలు**
- **నేత్రానందంగా రావణ దహనం**
- **సంబురాల్లో ఎమ్మెల్యే రోహిత్‌రావు**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకొంటారు. ఈ పర్వదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు వైభవంగా నిర్వహించారు. దసరా సంబురాలు అంబరాన్నంటాయి. పచ్చటి పొలాల్లోకి వెళ్లి జమ్మి చెట్టుకు పూజ చేసి, పాలపిట్టను దర్శించుకున్నారు. అనంతరం ఒకరికొకరు జిమ్మి ఆకులు ఇచ్చి పుచ్చుకుని దసరా శుభకాంక్షలు తెలుపుకొన్నారు. ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో దైవదర్శనాలు చేసుకున్నారు. మెదక్ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో రావణ వధ నిర్వహించారు. ప్రజలు భారీగా తరలివచ్చారు. రావణ ప్రతిమకు ఎమ్మెల్యే రోహిత్‌రావు నిప్పంటించి, దహనం చేశారు.

**శ్రీరాజరాజేశ్వరి అలంకరణలో**

ఏడుపాయల వనదుర్గా భవానీ మాత సన్నిధిలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు శనివాం రాజరాజేశ్వరీ దేవి అవతరంలో అమ్మవారు దర్శనమిచ్చారు. చిలిపిచెడ్ మండలంలోని చాముండేశ్వరీ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శమీ, పత్రీ, వరిధాన్యం కంకులు, పుష్పాలను తీసుకుని గ్రామ దేవతలను దర్శిచుకున్నారు. మెదక్ మండలం లోని మాచవరం మంబోజిపల్లిలో 108 రకాల పిండి వంటతో నైవేద్యం సమర్పించారు. ప్రధాన కూడళ్లలో డీజేలతో చిన్నా, పెద్దా తేడా లేకుండా నృత్యాలు చేస్తూ అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు.

**- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, అక్టోబర్ 13**



శివ్వంపేటలో నిమజ్జనానికి వెళ్తున్న అమ్మవారి విగ్రహం



పెద్దశంకరంపేటలో నిమజ్జనానికి తరలుతున్న దుర్గామాత విగ్రహం



అల్లాదుర్గం మండలంలోని రాంపూర్‌లో జంబిని తెంపుతున్న గ్రామస్తులు



చిలిపిచెడ్: చాముండేశ్వరి ఆలయం వద్ద వాహనాలకు పూజలు చేస్తున్న అర్చకులు




రామాయంపేటలో పాలపిట్టను దర్శించుకుంటున్న చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ స్థానికులు



పాపన్నపేట: దుర్గమ్మను దర్శించుకున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు





నర్సాపూర్‌లో రావణ దహనం చేస్తున్న దృశ్యం

నిజాంపేటలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు



మెదక్ రూరల్: దుర్గామాత అమ్మవారి శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువతీ యువకులు, మహిళలు



నర్సాపూర్ మున్సిపాలిటీలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



మెదక్ రూరల్: అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసున్న మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్



రాజరాజేశ్వరి అవతారంలో



మెదక్ మున్సిపాలిటీ: నిమజ్జనానికి తరలివెళ్తున్న దుర్గామాత విగ్రహం



చిన్నశంకరంపేటలోని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పెద్దశంకరంపేటలో అమ్మవారి శోభాయాత్రలో ఒకే వస్త్రధారణతో పాల్గొన్న మహిళలు



పెద్దశంకరంపేటలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

# వాటర్ ట్యాంకులు శుభ్రతకు నోచుకోవా?



హరిజన వాడలో లీకింగ్ సమస్యతో ఖాళీగా ఉంటున్న మరో వాటర్ ట్యాంక్

కొల్చారం, అక్టోబర్ 13: మండల కేంద్రం కొల్చారంలోని హరిజన వాడలోని తాగు నీటి ట్యాంక్ సుమారు ఏడాదిగా శుభ్రతకు నోచుకోవడంలేదు. ట్యాంక్ పైకి ఎక్కే ఇనుప మెట్లు విరిగి, భయంకరంగా వేలాడుతున్నాయి. దీంతో ట్యాంక్ ఎక్కి శుభ్రం చేసే పరిస్థితి లేదు. అధికారులు ట్యాంక్ శుభ్రపర్చకుండానే అందులోకి నీళ్లను నింపుతూ, కాలనీలోకి వదులుతున్నారు. కులాయి నీళ్లలో పాకురు రావడం, నీళ్ల రంగు మారి రావడంతో కాలనీవాసులు ఆ నీళ్లను తాగడానికి జంకుతున్నారు. గతంలో కూడా ఈ హరిజన వాడలో కులాయి నీళ్లలో వానపాములు, జనిగలు వచ్చాయని కాలనీవాసులు చెబుతున్నారు. ఏడాదిగా ట్యాంక్ శుభ్రం చేయకుండా, అపరిశుభ్రంగా ఉన్న అవే నీళ్లు తాగాల్సి వస్తున్నదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ మెట్లు ధ్వంసమై, ట్యాంక్ ఎక్కే పరిస్థితి లేకపోవడంతో అందులో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేసిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. పక్కనే మరో వాటర్ ట్యాంక్ నిర్మించినా, అది కూడా నాలుగు నెలలుగా లీకేజీ సమస్యలతో ఉంది. ట్యాంక్‌లో నింపిన నీళ్లు వృథాగా పోతున్నాయని అందులో నీళ్లు నింపడం లేదు. ఒక ట్యాంక్ లీకేజీ సమస్యతో ఖాళీగా ఉండగా, మరో ట్యాంక్ పరిశుభ్రత లోపించి తాగు నీటికి సమస్య అవుతున్నదని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. మరమ్మతులు చేయకుండా అధికారులు తప్పించుకు తిరుగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంకులకు మరమ్మతులు చేసి, తమకు శుభ్రమైన తాగునీరు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



హరిజన వాడలో విరిగి వేలాడుతున్న వాటర్ ట్యాంక్ మెట్లు

### ట్యాంకులను శుభ్రం చేస్తున్నాం



హరిజన వాడలోని పాతట్యాంక్ మెట్లు ధ్వసమయిన మాట వాస్తవమే. ట్యాంక్ లోపలి మెట్లు కూడా పాడయ్యాయి. దిగరాకుండా తయారయ్యింది. గ్రామంలో మరో ట్యాంక్ లీకేజీ కారణంగా వృథాగా ఉంది. దానికి కూడా మరమ్మతులు చేయాల్సి ఉంది. ఒక్కో ట్యాంక్‌కు సుమారు రూ.రెండు లక్షల చొప్పున మొత్తం నాలుగు లక్షల అంచనా వ్యయంతో ఇరువై రోజుల క్రితం కలెక్టర్‌కు అర్జీ పెట్టినం. అక్కడి నుంచి మంజూరు వచ్చిన వెంటనే మరమ్మతులు చేస్తాం.

**- అంజయ్య, పంచాయతీ సెక్రటరీ**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN

NTK-325721-All

CHANGE OF NAME

I, SOMURI SIREESHA W/o: SOMURI RAVINDRA R/o. Villa No: 159, Praneeth Pranav Panorama, Ameenpur, Sangareddy, Telangana have changed my name to SIREESHA KOGANTI for all record purposes.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## దోమకాటుతో వరి పంటకు నిప్పు



చిన్నశంకరంపేట, అక్టోబర్ 13: వరికి దోమకాటు సోకి పంట పూర్తిగా పాడైపోయింది. దీంతో రైతు ఆ పంటకు నిప్పు పెట్టి, మిగిలిన కాస్త పంటను దక్కించుకున్నాడు. మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన రైతు కొమురయ్య తన ఎకరంన్నర పొలంలో వరి పంటను సాగు చేస్తున్నాడు. పంట మరో పది రోజుల్లో చేతికి వస్తుందనుకున్న తరుణంలో వరికి దోమకాటు సోకింది. ఎన్ని మందులు పిచికారీ చేసినా దోమకాటు మాత్రం పోలేదు. దీంతో రైతు ఆందోళన చెంది పూర్తిగా పంటకు వ్యాపించుకుండా అర ఎకరం దోమకాటు సోకినంత వరకు నిప్పు పెట్టాడు. దీంతో ఉన్న కాస్త పంటను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

## భూ తగాదాలో ఇరువురిపై కేసు

శివ్వంపేట, అక్టోబర్ 13: భూ తగాదాలో ఇరువురిపై కేసులు నమోదు చేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నవాబ్‌పేట గ్రామం లో ఏనుగు విఠల్‌రెడ్డి, అతని అన్నను శనివారం రాత్రి కలవడానికి వెళ్లాడు. కాగా భూ విషయంలో గొడవ అయ్యింది. దీంతో ఇరు కుటుంబ సభ్యులు గొడవ పడుతుండగా పక్కనే ఉన్న బొల్లారం బుచ్చిరెడ్డి ఆపడానికి యత్నించాడు. మధ్యలో వెళ్లినందుకు అతడి తలకు తీవ్ర గాయమైంది. ఈ విషయంలో ఇరువురు పీఎస్‌లో దరఖాస్తు చేశారు. మొత్తం 9 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## క్రీడాకారులకు బహుమతుల అందజేత

చిన్నశంకరంపేట, అక్టోబర్ 13: మండలంలోని కొర్విపల్లి తండాలో సేవాలాల్ యూత్ సభ్యులు మండలస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 15 జట్లు తలపడగా ఫైనల్‌కు ధర్పల్లి, గవ్వలపల్లి తండాలు చేరకున్నాయి. ఆదివారం ఫైనల్ ఆటలో విజేతగా నిలిచిన ధర్పల్లి జట్టుకు రూ.6 వేలు, రన్నర్‌గా నిలిచిన గవ్వలపల్లి తండాకు రూ.3వేల నగదును అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దృఢత్వం వస్తుందన్నారు. క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, రాజు, పుల్లారావు, లాలు, యూత్‌సభ్యులు వినోద్, ప్రవీణ్, శివ, సందీప్ పాల్గొన్నారు. కొర్విపల్లి గ్రామంలో వివిధ రకాల క్రీడాపోటీలను కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

## వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



చేగుంట, అక్టోబర్ 13: మండలంలోని చందాయిపేటలో జరిగే వీరహనుమాన్ ఆలయ వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జరిగే వేడుకలకు ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్, బుడ్డ ప్రదీప్, జూకంటి శోభన్, నాగరాజు, మల్లేశ్, బుడ్డ రాజు, మచ్చ శ్రీనివాస్ తదితరులున్నారు.

## రేపు ఉమ్మడి జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 13: జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి టోర్నమెంట్‌తో పాటు ఎంపికలు ఈనెల 15న మెదక్‌లోని గుల్షన్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి డాక్టర్ కొక్కొండ ప్రభు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగంలో బాలబాలికలకు, ఓపెన్ కేటాగిరీలో మహిళలు, పురుషులకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు జన్మదిన ధ్రువపత్రాలతో మంగళవారం గుల్షన్ క్లబ్‌కు రావాలని, వివరాలకు రవి తేజ(9133668875), అనిష్ (9014279221)ను సంప్రదించాలని సూచించారు.

## ప్రజలను ఆధ్యాత్మిక చైతన్యులుగా చేయాలి



పారాయణంలో పాల్గొన్న మాధవానంద సరస్వతి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 13: ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని, ప్రజలను ఆధ్యాత్మికంగా చైతన్యవంతులుగా చేయాలని రంగంపేట పీఠాధిశ్వర్లు మాధవనాంద సరస్వతీ స్వామి అన్నారు. ఆదివారం మెదక్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ భవన స్థలంలో (విప్ర సదనం) నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. రుద్ర పారాయణం, శ్రీ సూక్త పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు లింగమూర్తి శర్మ, వైద్య శ్రీనివాస్ శర్మ, సాయిబాబ, కృష్ణమూర్తి, నరేందర్, రాజేశ్‌శర్మ, జనార్దన్ పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో ఫిట్స్‌తో యువకుడు మృతి



మహేశ్ (ఫైల్)

చేగుంట, అక్టోబర్ 13: యువకుడికి ఫిట్స్ రావడంతో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించి మృతి చెందిన ఘటనలో మండలంలోని రెడ్డిపల్లిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. రెడ్డిపల్లికి చెందిన బండారి మహేశ్ (27) దసరా పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకొం టున్నాడు. ఈ సమయంలో ఒక్కసారిగా ఫిట్స్ తీవ్రంగా రావడంతో మహేశ్‌ను నార్సింగిలోని ప్రైవేటు దవాఖానకు, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ పరిస్థితి విషమించడంతో మహేశ్ మృతి చెందాడు.

## ఘనంగా సేవాలాల్ ఉత్సవాలు



రామాయంపేట మండలంలోని గిరిజన తండాలో సేవాలాల్ ఉత్సవాలు

రామాయంపేట, అక్టోబర్ 13: మండలంలోని కాట్రియాల తండాలో సేవాలాల్, భవానీ మాత ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం గిరిజనులు సేవాలాల్ భవానీమాతకు మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. గిరిజనులు ఆలయంలోకి చేరుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సేవాలాల్ ఆలయంలో యజ్ఞహోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గణపతి హోమానికి ఎమ్మెల్యే హాజరు



గణపతి హోమానికి హాజరైన ఎమ్మెల్యే రోహిత్

రామాయంపేట, అక్టోబర్ 13: పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో గణపతి హోమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హాజరయ్యారు. ఆదివారం చప్పెట ముత్యంరెడ్డి దంపతులు హోమం చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చౌదరి సుప్రభాతరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రామాయంపేట ప్రభుత్వ దవాఖానలో రోదిస్తున్న కుటుంబీకులు, మామిడి రవి(ఫైల్)

రామాయంపేట, అక్టోబర్ 13: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని ఝాన్సీలింగాపూర్ శివారులో శనివారం జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన మామిడి రాజు (40) హైదరాబాద్ నుంచి దసరా పండుగ కోసం బైక్‌పై తన గ్రామానికి వస్తున్నాడు. మార్గమధ్యలోని ఝాన్సీలింగాపూర్ గ్రామ శివారులోకి రాగానే బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న బండరాళ్లకు గుద్దుకున్నది. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఘటనా స్థలికి చేరుకుని బోరున విలపించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలానికి వచ్చిన రామాయంపేట పోలీసులు మృతదేహానికి ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎల్లమ్మకు 14 తులాల వెండి విరాళం



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

నిజాంపేట,అక్టోబర్13: నస్కల్‌లో నెలకొన్న ఎల్లమ్మ దేవికి చల్మెడకు చెందిన నాళం విజయ్ 14 తులాల వెండిని ఆదివారం విరాళంగా బహూకరించారు. నస్కల్‌కు చెందిన దేశెట్టి యాదగిరి ఏడాది పాటు ఆలయ అర్చకుల జీతభత్యాలు చెల్లిస్తానని హామీనిచ్చారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు దాతలు నాళం విజయ్, దేశెట్టి యాదగిరిని సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మాగౌడ్, వెంకటస్వామిగౌడ్, స్వామి, భాను, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట, అక్టోబర్ 13: రామాయంపేట పురపాలిక పరిధిలోని గొల్పర్తి గ్రామంలో వెంకటాపురం పర్ష రాములు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు మోహన్ నాయక్ బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం, నెల రోజులకు సరిపడా నిత్యావసరాలు అందజేశారు.